www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 165 | శుక్రవారం | 11, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥






## కార్మికులే నిజమైన వారియర్స్

- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి
- ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గనిని సందర్శించిన కేంద్ర మంత్రి
- మైనింగ్ కార్యకలాపాలను వీక్షించిన కిషన్ రెడ్డి
- కార్మికులు, మహిళా ఉద్యోగులకు సత్కారం
- కార్మికులతో కలిసి భోజనం

**ఛత్తీస్‌గఢ్:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని అయిన గెవరా గనిని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గురువారం సందర్శించారు. గనిలో జరుగుతున్న కార్యకలాపాలకు సంబంధించి అధికారులు కేంద్రమంత్రికి ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. అనంతరం స్వయంగా గనిలోకి దిగి అక్కడ భారీ మెషీన్లతో జరుగుతున్న తవ్వకాలను వీక్షించారు. బ్లాస్ట్ ఫ్రీ సర్ఫేస్ మైనర్ సాంకేతికత ద్వారా జరుగుతున్న బొగ్గు తవ్వకాలను ఆసక్తిగా గమనించారు. ఫస్ట్ మైల్ కనెక్టివిటీ కార్య క్రమం ద్వారా పర్యావరణహితంగా జరుగుతున్న బొగ్గు రవాణాను పరిశీలించారు. మెషీన్ ఆపరేటర్లను

మిగతా 2లో..

## నా బ్రాండ్ యంగ్ ఇండియా

- ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్
- దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది
- సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):** యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయి. నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది.

దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్య



మంత్రులు అయ్యారు. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయి. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారు. అలాగే ఇవాళ నేను క్రియేట్ చేసిన నా బ్రాండ్ "యంగ్ ఇండియా"

మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నాం. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నాం.

ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూని వర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చు కోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోంది. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్ ను తీర్చి దిద్దాలి. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలి పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలి. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.



## ఉగ్రవాది తహవూర్‌కు మార్క్స్‌మ్యాన్ వాహనం

- ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అప్రమత్తం
- వర్చువల్‌గా కోర్టు ముందు హాజరు
- అత్యున్నత స్థాయి భద్రత

**ముంబై,(వార్త వేదిక సూర్య):** అమెరికా అప్పగించిన 26/11 ముంబై ఉగ్రవాద దాడి నిందితుడు తహవూర్ రాణా రాకకు ముందు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. పాకిస్తాన్ సంతతికి చెందిన కెనడా జాతీయుడు రాణాను పాలం విమానాశ్రయం నుండి బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో జాతీయ దర్యాప్తు సంస్థ ప్రధాన కార్యాలయానికి తరలిస్తారని సమాచారం.

ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌ను అప్రమత్తంగా ఉంచారు. స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ కమాండోలను ఇప్పటికే విమానాశ్రయంలో మోహరించారు. రాణా బుల్లెట్ ప్రూఫ్ కారుతో పాటు కాన్వాయ్‌లో సాయుధ వాహనాలు ఉంటాయని వర్గాలు తెలిపాయి. బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, "మార్క్స్‌మ్యాన్" వాహనాన్ని కూడా సిద్ధంగా ఉంచారు. "మార్క్స్‌మ్యాన్" వాహనం అత్యంత సురక్షితమైన మరియు సాయుధ కారు, ఇది ఎలాంటి దాడినైనా తట్టుకోగలదు.

దీనిని సాధారణంగా భద్రతా

మిగతా 2లో..

## స్లాట్ బుకింగ్‌కు అనూహ్య స్పందన

- 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి స్లాట్ బుకింగ్
- మొదటి రోజు 626 రిజిస్ట్రేషన్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):** ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుండి స్లాట్ బుకింగ్ విధానం అమలు లోకి వచ్చిందని ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు సూచించారు. తొలిరోజు స్లాట్ బుకింగ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకు రావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు

మిగతా 2లో..

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతి

- గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్
- కాంగ్రెస్ అంటేనే కరప్షన్
- కాంట్రాక్టర్ల దగ్గర 20 పర్సంటేజ్
- ఏంది ఈ ఘోరం?
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):** డీఎస్సీ స్పోర్ట్స్ కోటలో అవినీతి జరిగిందని ఆధారాలను సైతం సేకరించి అభ్యర్థులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రిజర్వేషన్ క్యాటగిరీల్లో మొదట 33 మందిని భర్తీ చేసినప్పుడు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన అనేక మంది అభ్యర్థులను కాదని, ఎటువంటి



మిగతా 2లో..

## రైతుకు ఒక న్యాయం? సీఎంకు ఒక న్యాయమా?

- చెట్లు నరకడానికి ఫారెస్టు అనుమతి ఉందా?
- వాల్టా చట్టం అనుమతి ఉందా?
- అప్పు ఇప్పించిన వ్యక్తికి 169 కోట్ల 84 లక్షల బ్రోకర్ ఫీజు
- అప్పు ఇప్పించేటందుకు బ్రోకర్లు పెట్టుకోవాల్సిందే
- మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):** కంచె గచ్చిబౌలి భూముల్లో రేవంత్ సర్కారు జరుపుతున్న పర్యావరణ విధ్వంసం, ఉల్లంఘనలు, హెచ్ సీ యూ విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ వేత్తలు లేవనెత్తుతున్న అంశాలు, వాస్తవాలతో కూడిన నివేదికను హోటల్ తాజ్ కృష్ణలో సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రతినిధి బృందం అందచేసింది.

ఈ సందర్భంగా హరీష్ మీడియాతో ఏమన్నారంటే.. కంచ గచ్చిబౌలి భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియమ నిబంధనలు ఉల్లగించింది. పండుగ రోజులుల, సెలవు దినాల్లో పర్యావరణ విధ్వంసం చేసింది. అన్ని వివరాలతో సెంట్రల్ కమిటికి నివే దించాం. అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరించింది.

11 పేజీలతో రిప్రెంజంటేషన్ ఇచ్చాం. దాదాపు 200 పేజీల డాక్యుమెంట్స్ ఇచ్చాం కమిటీ మమ్మల్ని ప్రశ్నలు వేశారు, అన్నిటికి సమాధానాలు చెప్పాం. పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టు, యాప చెట్టు కొట్టుకుంటే పోలీసులు, ఎమ్మార్వో వెళ్లి లక్షల పెనాల్టీ వేస్తారు. వేల సంఖ్యలో చెట్లు నరుకుతుంటే ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు. రైతుకు ఒక న్యాయం, సీఎం కు ఒక న్యాయమా? రైతుకైనా, పేద వాడికైనా ముఖ్యమంత్రికి అయినా న్యాయం సమానంగా

మిగతా 2లో..

## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ప్రజా పాలన

### - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే.

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**వలిగొండ ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య):**
బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా బూత్ అధ్యక్షులతో కలిసి గావ్ చలో కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించి ఆ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల సందర్శించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపొందే విదంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, దంతూరి సత్తయ్య, కందుల తానీషా, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నర్సింహా, లోడే లింగ స్వామీ, మారోజు అనిల్ కుమార్, వెంకటేశం, నాగరాజు, రాంచెంద్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తప్పగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు

**మోత్కూరు, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**
నాగార్జున రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో దత్తప్పగూడెం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యాన్ని దళ దళారులను ఆశ్రయించకుండా నేరుగా ధాన్యం కొనుగోలు



కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. ప్రైవేట్ దళాలను నమ్మి రైతులు మోసపోవద్దని సన్న ధాన్యానికి 500 రూపాయలను బోనస్ ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి కాంగ్రెస్ నాయకులు , వల్లపు వెంకన్న , వల్లపు సత్తయ్య అంజిరెడ్డి ఎలుగు గంగమల్లు, గ్రామ రైతులు, సంఘ కార్యదర్శి వరలక్ష్మి సిబ్బంది పినరహరి,ఎస్ కె.యాకూబ్ ఎస్ సందీప్, పాల్గొన్నారు.

## ఉగ్రవాది తహవూర్‌కు మార్కోమ్యాన్ వాహనం

(మొదటి పేజీ తరువాయి)
సంస్థలు తీవ్రవాదులు మరియు గ్యాంగ్‌స్టర్లతో సహా అధిక-ప్రమాదకర వ్యక్తులను కోర్టులు లేదా ఏజెన్సీ కార్యాలయాలకు రవాణా చేయడానికి ఉపయోగిస్తాయి. అరెస్టు అయిన దాదాపు 16 సంవత్సరాల తర్వాత అమెరికా నుండి రప్పించబడుతున్న రాణాను, అతను రాగానే జాతీయ దర్యాప్తు సంస్థ అధికారికంగా అరెస్టు చేస్తుంది. ఆ తర్వాత అతన్ని వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచి, ఆపై జ్యుడీషియల్ కస్టడీలోకి తీసు కుంటారు. పాకిస్తాన్ మాజీ సైనిక సిబ్బందిని తీహార్ జైలులోని హై సెక్యూరిటీ వార్డులో ఉంచుతారు. జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో, 26/11 దాడుల వెనుక పాకిస్తాన్ రాష్ట్ర నాయకుల పాత్రను నిర్ధారించ డానికి రాణాను ప్రశ్నించే అవకాశం ఉంది.

మరో వైపు తహవూర్ రాణాపై ఎన్ఐఏ నమోదు చేసిన కేసును వాదించడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నరేందర్ మాన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఎన్ఐఏ స్పెషల్ కోర్టులు, అప్పిలేట్ కోర్టుల్లో ఆయన వాదనలు వినిపించనున్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ నోటిఫై చేసింది. ఈ నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుంచి 3 సంవత్సరాల పాటు లేదా కేసు విచారణ పూర్తయ్యే వరకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నరేందర్ మాన్ కొనసాగనున్నారు.

## స్లాట్ బుకింగ్‌కు అనూహ్య స్పందన

(మొదటి పేజీ తరువాయి)
ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ registration.telangana.gov.in స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు.

స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చునన్నారు. నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చు అన్నారు. కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకోవడానికి వీలు కలగనుంది. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడ నుందన్నారు.

## డీఎస్సి స్పోర్ట్స్ కోటాలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)
ప్రతిభ చూపకుండా దొంగ సర్టిఫికెట్లు పెట్టినటువంటి వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారు.పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు వచ్చినా, పిర్యాదులు చేసినా మూడు సార్లు సర్టిఫికెట్లు పరిశీలించి కూడా ఇప్పటికి ఆ నివేదికను ప్రభుత్వం బయట పెట్టడం లేదు. ఓపెన్ క్యాటగిరి లో ఉన్న 63 మందిని ఎప్పుడు భర్తీ చేస్తారని, ప్రతి రోజు అభ్యర్థులు ప్రభుత్వ ఆఫీస్ ల చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షిణాలు చేస్తున్నా కనీసం సమాధానం చెప్పేటోడే లేదు.

ఒకవైపు గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్ మరోవైపు డీఎస్సి స్పోర్ట్స్ కోటాలో అవినీతి. ఏంది ఈ ఘోరం? కాంట్రాక్టర్ల దగ్గర 20 పర్సంటేజ్, పెన్షనర్ల దగ్గర పర్సంటేజ్, పర్మిషన్ కి పెమెంట్స్, పథకాల వర్తింపు కోసం పైసలు, ఉద్యోగాల భర్తీలో డబ్బులు చేతులు మారడం ఇలా కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని మరోసారి రుజువు చేసుకున్నారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సి స్పోర్ట్స్ కోట పై విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చి, స్పోర్ట్స్ కోట ఉద్యోగాల్ని తక్షణమే భర్తీ చేయాల్సిందిగా, స్పోర్ట్స్ కోట అభ్యర్థులకు క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం.

# అణగారిన వర్గాలకు "దేవుని రూపం"

## - మా యాదిలో నీ పేరు చిరస్మరణీయం

**మహాత్మా జ్యోతిభా పూలే**
**198 వ జయంతి సందర్భంగా....**

సంఘ సంస్కర్త, ఎంతో మంది కుల వివక్షకు గురవుతున్న వారిలో, ఎక్కువ, తక్కువ కులం అనే విభేదాలు లేకుండా చేసి, అందరికీ విద్య అందాలని దాని ప్రాముఖ్యత తెలియజేసి, మహిళల విద్య కి మార్గ దర్శకులై అందరికీ అండగా నిలిచిన మహాత్మా జ్యోతిభా పూలే కి నేడు 198 వ జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి.

### జననం

జ్యోతిరావు పూలే అప్పటి (బాంబే ప్రెసిడెన్సీ)ప్రస్తుతం పశ్చిమ మహారాష్ట్ర లోని పూణే కు సమీపంలోని సతారా జిల్లాలోని ఒక గ్రామంలో ఏప్రిల్ 11, 1827 న జన్మించారు. ఇతని చిన్న నాటి నుండే జ్యోతిభా పూలే, జోతిబా పూలే, జ్యోతిరావు పూలే, జోతిరావు పూలే, గోవిందరావు, గోవింద్ అని అనేక రకాల పేర్లతో పిలిచేవారు. వీరు కుటుంబం పండ్లు, కూరగాయల రైతులుగా పని చేసేవారు. వారు శూద్ర సామాజిక తరగతి లోని మాలి కులానికి చెందినవారు. ఇది భారత దేశ సంప్రదాయాలలో సామాజిక తరగతులలో అత్యల్పమైంది.


### విద్యాభ్యాసం

పూలే చిన్నతనంలో ప్రతిభావంతుడైన విద్యార్థి, కానీ మాలి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడం అసాధారణం మాలి కుటుంబాలకు చెందిన అనేక మంది పిల్లల మాదిరిగానే, అతను చిన్న వయసులోనే చదువు ఆపివేసి, కుటుంబంతో కలసి వారి యొక్క పొలంలో పనిచేయడం ప్రారంభించారు. పూలే పొరుగువారిలో ఒకరు తన తండ్రిని తన కొడుకును పాఠశాలకు పంపమని ఒప్పించడంలో సహాయపడ్డారు. 1840 లో పూలే పూణేలో స్కాటిష్ క్రైస్తవ మిషనరీలు నిర్వహిస్తున్న మాధ్యమిక పాఠశాలలో చదివాడు. పూలే అక్కడ నేర్చుకున్న చారిత్రక ఉద్యమాలు మరియు ఆలోచనాపరుల ద్వారా ప్రేరణ పొందాడు, వారిలో థామస్ పైన్ మరియు అతని మానవ హక్కులు (1791) ఉన్నారు. అమెరికాలో స్వాతంత్ర్యం కోసం మరియు బానిసత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలతో పాటు బుద్ధుడు మరియు ఆధ్యాత్మికవేత్త మరియు కవి కబీర్ రచనలు మరియు బోధనల ద్వారా కూడా అతను ప్రేరణ పొందారు.

1848లో, ఉన్నత కుల బ్రాహ్మణ కుటుంబానికి చెందిన స్నేహితుడి వివాహానికి పూలేను ఆహ్వానించారు. వరుడి బంధువులు పూలేను అతని తక్కువ కుల నేపథ్యం గురించి ఎగతాళి చేశారని, అతను వేడుక నుండి బయటకు వెళ్ళవలసి వచ్చిందని, ఈ సంఘటన అతని కళ్ళు తెరవడానికి సహాయ పడిందని చెబుతారు. కుల వ్యవస్థ యొక్క అన్యాయాలకు ఇది సహాయ పడిందని చెబుతారు, ఇది విదేశీ శక్తులు భారతదేశానికి ప్రవేశపెట్టిన పరాయి వ్యవస్థ అని ఆయన వాదించారు. 1848లో పూణేలో తక్కువ కుల బాలికల కోసం ఆయన ఒక మార్గదర్శక పాఠశాలను ప్రారంభించారు. ఆ సమయంలో భారతదేశంలో బాలికలు విద్యను పొందడం చాలా అరుదు. ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేను ఇంట్లోనే చదివించారు మరియు ఆమె బాలికల పాఠశాలకు ఉపాధ్యాయురాలిగా మారింది. తరువాతి కొన్ని సంవత్సరాలలో, పూలే బాలికల కోసం మరిన్ని పాఠశాలలను మరియు తక్కువ కులాల ప్రజలకు, ముఖ్యంగా మహర్లు మరియు మాంగ్‌లకు ఒక పాఠశాలను ప్రారంభించారు. పూలే పని సనాతన బ్రాహ్మణుల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొనీ, వారు సామాజిక స్థితిని భంగపరిచారని నిందించారు. అయినప్పటికీ, పూలే మరియు అతని భార్య సామాజిక ఆర్థిక మరియు లింగ సమానత్వం వైపు తమ పనిని కొనసాగించారు.

పూలే ఒక భారతీయ సామాజిక సంస్కర్త, రచయిత మరియు పేద కార్మికులు మరియు మహిళలు సహా అందరికీ సమానత్వం యొక్క సమర్థకుడు. అతను హిందూ కుల వ్యవస్థ యొక్క బలమైన విమర్శకుడు, ఈ వ్యవస్థ ద్వారా ప్రజలు వారు జన్మించిన సామాజిక సమూహం ప్రకారం ఒక మార్గదర్శకుడు గా నిలిచారు.

ఆయన కృషి అనేక రంగాలకు విస్తరించింది, వాటిలో అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు



మహిళలు మరియు అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఉన్నాయి. ఆయన మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా మారారు. పూలే 1848లో పూణేలోని తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిడేవాడలో బాలికల కోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆయన తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం)ను స్థాపించారు. అన్ని మతాలు మరియు కులాల ప్రజలు ఈ సంఘంలో భాగం కావచ్చు, ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిందనీ ప్రకటించారు.

శూద్రులు (కళాకారులు మరియు కార్మికులు) మరియు నేడు షెడ్యూల్డ్ కులాలు లేదా దళితులు అని పిలువబడే సమూహాలతో సహా కుల వ్యవస్థలో అట్టడుగున ఉంచబడిన వారు అనుభవించిన వివక్షను పూలే ఖండించారు. భారతదేశంలో ఉన్నత కుల బ్రాహ్మణులకు ఎవరూ లోబడి ఉండని కొత్త సామాజిక క్రమాన్ని సృష్టించాలని పిలుపునిచ్చిన ఉద్యమానికి ఆయన నాయకత్వం వహించారు. పూలే మహిళల హక్కుల కోసం కూడా పోరాడారు. సామాజిక మార్పు తీసుకురావడానికి విద్య అవసరమని నమ్మి, అతను బాలికలకు మరియు దిగువ కులాల పిల్లలకు పాఠశాలలను స్థాపించాడు.

1873లో పూలే సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించ డానికి, శూద్రులను మరియు ఇతర నిమ్న కులాల ప్రజలను ఏకం చేయడానికి మరియు ఉద్ధరించడానికి మరియు కుల వ్యవస్థ వల్ల కలిగే సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టడానికి సత్యశోధక్ సమాజ్ ("సత్యశోధక్ సమాజ్") అనే సంస్కరణ సంఘాన్ని స్థాపించారు. ఈ సమాజం విద్య యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పింది మరియు బ్రాహ్మణ పూజారులు లేకుండా వివాహాలు నిర్వహించుకోవాలని ప్రజలను ప్రోత్సహించింది. సామాజిక తరగతితో సంబంధం లేకుండా ఎవరైనా సత్యశోధక్ సమాజంలో చేరడానికి స్వాగతం పలుకుతారని పూలే స్పష్టం చేశారు. బ్రాహ్మణ ఆధిపత్య కుల వ్యవస్థలో అణచివేతను పంచుకున్న అనుభవాన్ని కలిగి ఉన్న వ్యక్తులను ఏకం చేయడం పూలే ప్రాథమిక ఉద్దేశాలలో ఒకటి. సత్యశోధక్ సమాజ్‌లో ప్రధానంగా బ్రాహ్మణేతర కులాల ప్రజలు ఉన్నారు. కానీ సభ్యులలో బ్రాహ్మణులతో పాటు వివిధ మత సంప్రదాయాల ప్రజలు కూడా ఉన్నారు. పూలే తన వ్యక్తిగత నీటి బావిని కూడా ప్రజలందరూ ఉపయోగించుకోవడానికి తెరిచారు. ఇది అతని స్వాగత వైఖరిని సూచిస్తుంది మరియు అతను అన్ని సామాజిక తరగతుల ప్రజలను తన ఇంటికి ఆహ్వానించారు.

పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించారు. మరియు వితంతువులు తిరిగి వివాహం చేసుకునే హక్కును ఆయన సమర్థించారు. దీనిని ముఖ్యంగా ఉన్నత కులాల హిందువులు తిరస్కరించారు. గర్భవతి అయిన వితంతువులకు, ముఖ్యంగా బ్రాహ్మణులకు ఆయన ఒక గృహాన్ని మరియు వారి పిల్లల కోసం ఒక అనాథాశ్రమాన్ని తెరిచారు. పూలే మరియు అతని భార్య తరువాత ఈ పిల్లలలో ఒకరిని దత్తత తీసుకున్నారు.

పూలే రచనలు భారతదేశంలో కుల సంస్కరణ కోసం తరువాతి ఉద్యమాలకు ప్రేరణనిచ్చాయి. వాటిలో దళిత నాయకుడు భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ కూడా ఉన్నారు. మరియు భారతదేశంలో కుల వ్యవస్థ యొక్క వివక్షత ప్రభావాలను తొలగించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలు నేటి ఆయన వారసత్వాన్ని సూచిస్తాయి.

ఇన్ని రోజుల పోరాటం, సామాజిక ఉద్యమాల నేపథ్యంలో ఎంతో మందికి సహాయపడుతూ, విద్య, నమ్మకాల పట్ల ఎన్నో సంస్కరణలు చేసిన పూలే మహారాష్ట్రలో సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. గౌరవార్థకమైన మహాత్మా (సంస్కృతం: "మహాత్మ", "గౌరవ నీయుడు"), 1888లో ముంబైలో ఆయనను సత్కరించే ప్రత్యేక కార్యక్రమంలో మొదటిసారిగా ఆయనకు వర్తింపజేయబడింది.

### మరణం

1888లో పూలేకు మహాత్మా అనే బిరుదు ఇవ్వబడింది. అంటే సంస్కృతంలో "గొప్ప ఆత్మ" అని అర్థం. అదే సంవత్సరం ఆయనకు స్ట్రోక్ రావడంతో పక్షవాతం వచ్చింది. పూలే 1890లో పూణేలో మరణించారు.

ఇంతటి వివక్షకి గురవుతున్న వారిని చైతన్య వంతులని చేసి, అండగా నిలిచిన మహాత్మునికి ప్రభుత్వాలు ఆయన జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నారు.



- బత్తుల గణేష్, జర్నలిస్ట్,
యాదాద్రి భువనగిరి జిల్లా

## రైతుకు ఒక న్యాయం? సీఎంకు ఒక న్యాయమా?

(మొదటి పేజీ తరువాయి)
ఉండాలి. ఎవరికైనా ఇల్లు కట్టాలంటే వాల్టా చట్టం ప్రకారం, గ్రామీణంలో రూ.50, పట్టణంలో రూ.100 చలాన కట్టి దరఖాస్తు చేయాలి. ఆ తర్వాత కమిటీ చెప్పిన ప్రకారం, రూ. 450 డిపాజిట్ చేయాలి. ఒకటి బదులు రెండు చెట్లు పెట్టాలని నిబంధన ఉంటుంది. అలా అనుమతి పొందిన తర్వాత చెట్టు కొట్టాలి.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఏం జరిగింది? ఒక్క దరఖాస్తు కూడా పెట్టలేదు అటవీశాఖకు. నిజానికి అటవీ భూమిలో కాదు, సొంత భూమిలో చెట్టు కొట్టినా అనుమతి పొందాలి. కంచె చేను మేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజ్ చేస్తున్నది. వేలాది చెట్లను నరుకుతున్నది. చెట్లు కొట్టడానికి పోలీసు స్టేషన్లలో టిజిఐఐసి దరఖాస్తు చేసింది.

పోలీసులు న్యాయబద్ధమైన పనా కాదా అని ఆలోచన చేయాలి కదా?

టీజీఐఐసీ దరఖాస్తే నేరపూరితమైంది. చెట్లు నరకడానికి ఫారెస్టు అనుమతి ఉందా? వాల్టా చట్టం అనుమతి ఉందా అని అడిగి పోలీసులు అనుమతి ఇవ్వాలి. పోలీసు రక్షణలో రాత్రింబవల్లు 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోసారు. మూడు జింకలు చనిపోయిన పరిస్థితి. ఆవాసాలు కోల్పోయి జంతువులు ఇండ్లకు వస్తున్నయి.

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ జింకను చంపితే జైలులో పెట్టారు. మూడు జింకలు చంపితే రేవంత్ రెడ్డిపై ఏం చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వంపై ఏం చర్యలు తీసుకోవాలి? 7 సంవ త్సరాలు శిక్ష వేయాలని చట్టం ఉంది. మూడు జింకలు చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కాదా?

గ్రామాల్లో కాదు, హైదరాబాద్ నడిబొడ్డున 400 ఎకరాల్లో పర్యావరణ విధ్వంసం జరిగితే, ఇక్కడే ఉన్న పీపీబీ. అటవీ శాఖ, రెవెన్యూ శాఖలు ఏం చేస్తున్నాయి. నిద్రపోతున్నారా?

పేదలు చెట్టు కొడితే కేసులు పెట్టిన వారు, వేలాది చెట్లు ఊచ కొత కోస్తే నిద్ర పోతున్నారా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పీసీసీఎఫ్ కి రెండో ఏప్రిల్ నాడు లెటర్ రాశారు. అనుమతి లేకుండా చెట్లు కదుతున్నారనిఫిర్యాదు చేసిన తర్వాత కూడా స్పందించరా? యూనివర్సిటీ విద్యార్థులు ధర్నా చేస్తే కనిపించడం లేదా? అటవీ శాఖ నేరపూరిత నిర్లక్ష్యం వేల సంఖ్యలో చెట్లు కుప్ప కూలాయి, జింకలు మృత్యువాత పడ్డాయి.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో అనేక రకాల ఉల్లంఘనలు జరిగాయి. 2002 వాల్టా యాక్టు ప్రకారం, ఎవరైనా చెట్టు కొట్టాలంటే అనుమతి తీసుకోవాలి. 2017 జీవో నెంబర్ 23 ప్రకారం, చెట్టు కొట్లాలంటే ఆన్ లైన్ దరఖాస్తు చేయాలి, అటవీ శాఖ అనుమతి తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఆర్డర్ 2025 మార్చి 4 ఫారెస్టు భూమి అని రాయాల్సిన అవసరం లేదు

ఫారెస్టు నేచర్ కలిగిన భూముల వివరాలు సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలను కోరింది. ఆ కమిటీ ఒకవైపు పని చేస్తున్నది. వీళ్లు ఆ భూములను గుర్తించి తెగనమ్మే ప్రయత్నం చేస్తున్నారు. అశోక్ కుమార్ శర్మ ఐఎఫ్ఎస్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పు ఉల్లంఘన జరిగింది. ఫారెస్టు నిర్వచనం, అటవీ భూమే కాదు, పట్టా అయినా పది హెక్టార్ల కంటే 0.4డెన్సిటీ ఆఫ్ చెట్లు 1980 గోదావర్మన్ తీర్పులను ఉల్లఘించిం. 1967 రాష్ట్ర ఫారెస్ట్ యాక్ట్ ఉల్లంఘన

కంచ గచ్చిబౌలి భూముల్లో 2011లో లక్షల మొక్కలు పెట్టారు, మన్మోహన్ కూడా మొక్కలు నాటారు. హైడ్రా విషయంలో శని ఆదివారాల్లో కూల్చొదన్ని హైకోర్టు కూడా చెప్పింది. దాన్ని కూడా ఉల్లంఘించింది రాష్ట్ర ప్రభుత్వం. ఉగాది రంజాన్ ఆదివారం సెలవులు చూసుకొని ఉల్లంఘనలు. వణ్యప్రాణులను రక్షించాల్సింది పోయి భక్షిస్తున్నది ప్రభుత్వం. ఇవన్నీ కమిటికి ఆధారాలతో సహా వివరించాం.

22.10.2024 నాడు ఈ భూమిని తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పు తీసుకున్నది ప్రభుత్వం అప్పు ఇప్పించిన వ్యక్తికి 169 కోట్ల 84 లక్షల బ్రోకర్ ఫీజు కట్టింది ఈ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి ఘనకార్యం నిర్వాకం ఏమిటంటే అప్పు ఇప్పించేటందుకు బ్రోకర్లు పెట్టుకోవాల్సిందే.

సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన తర్వాత కూడా ఇది టీజీ ఐఐసీకి చెందినవే అని బోర్డులు పెట్టారు. సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుంది.

## కార్మికులే నిజమైన వారియర్స్

మొదటి పేజీ తరువాయి..
పలకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి యంత్రాల పనితీరుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. దేశ ఇంధన భద్రతను పరిరక్షించడంలో కీలకమైన బొగ్గు ఉత్పత్తిలో భాగస్వామ్యమై అహర్నిశలు కృషి చేస్తున్న కార్మికులు, మహిళా ఉద్యోగులను ఆయన ప్రశంసించారు. అనంతరం, కార్మికులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. వారితో కలసి సెల్ఫీలు దిగారు. గెవరాలో.. మియావాకి పద్ధతిలో పైలట్ ప్రాజెక్టులో చెట్లను పెంచిన ప్రదేశాన్ని సందర్శించారు. కార్మికులు, ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు.



దేశంలో ఇంధన భద్రత కల్పించడంలో బొగ్గు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, దేశంలోని విద్యుత్ అవసరాల్లో 70 శాతానికి పైగా బొగ్గు నుంచే ఉత్పత్తి అవుతోందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మైనింగ్ కార్యకలాపాల్లో సుస్థిరత సాధించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సరైన పద్ధతిలో ప్రణాళికా బద్ధంగా గనుల మూసివేత చేపడుతున్నామన్నారు.

గెవరా గని దేశానికే తలమానికమని కేంద్ర మంత్రి కితాబిచ్చారు. దేశ ఇంధన అవసరాలను తీర్చడంలోనూ ఈ గని కీలక పాత్ర పోషిస్తోం దని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ వినియోగం పెరిగిందని, దీనికి అనుగుణంగా, బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల కష్టం వల్లే నిరంతరం విద్యుత్ సరఫరా అందజేయగలు గుతున్నామని వివరించారు. మంత్రితో పాటు కోలిండియా లిమిటెడ్ చైర్మన్ పీఎం ప్రసాద్, బొగ్గు శాఖ జాయింట్ సెక్రటరీ బీపీ పాటి, ఎస్ఈసీఎల్ సీఎండీ హరీశ్ దుహాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే స్పూర్తితో ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి)
తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని, పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతి బాపులేను స్మరించుకుంటూ ప్రగతి భవన్‌కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యాకు ఇచ్చిన ప్రాధాన్యతతో వెనుకబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళ్తున్నాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






# గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు భూములివ్వం

**- అధికారులకు తేల్చి చెప్పిన రాచలూరు రైతులు**

**ఎల్ బి నగర్, 10 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** కందుకూరు మండలం రాచులూరు గ్రామ రైతులు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు భూములు ఇచ్చేది లేదు అని చెప్పారు అవసరం అయితే రైతులు తమ ప్రాణాలను తీసుకుంటాము అని అన్నారు.భూమి మాత్రం ఇచ్చేది లేదు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రాచులూరు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులందరూ భూ సేకరణ అధికారి డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, గ్రామస్తులు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలి

**- కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ ఎస్విబిఎస్ నగర్ కాలనీలో చెత్త సేకరణ తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్



మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి చెత్తను మున్సిపల్ సిబ్బంది సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ జి వెంకట్ రెడ్డి, జవాన్లు యాదగిరి, మీర్జా తౌపిక్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ డివిజన్‌లో సన్నబియ్యం అందజేసిన బీజేపీ నాయకులు...

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యాన్ని తీసుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని రేషన్ షాపుల వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు కిలోల సన్న



బియ్యం నరేంద్రమోడీ ప్రభుత్వం అందిస్తుందని కేవలం ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ విషయం అందరికి అవగాహన చేయడం జరుగుతుందన్నారు. లేకుంటే కాంగ్రెస్ వాళ్లే మొత్తం ఆరు కిలోల సన్నబియం ఇస్తున్నామని జనాన్ని నమ్మిస్తున్నారన్నారు. పేద ప్రజలకు నరేంద్రమోదీ ఇస్తున్నరనాని ప్రజలకు తెలపడం బీజేపీ నాయకుల బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, కె.సుధాకర్, ఎస్.విజయ్‌కుమార్, అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్, కిరణ్‌చారి, నల్లింగ్ రమేష్, జయానంద్‌రెడ్డి, రాజు పైల్వాన్, రావుల జగన్, అనురాధ, రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు

# పోషక ఆహార నిలయాలు

**పెద్ద శంకరంపేట,10 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
అంగన్వాడి కేంద్రాలు మూషిక ఆహార నిలయాలుగా మారి బాలింతలకు గర్భేలకు కోర్టుకు ఆహారం అందిస్తున్నాయని అంగన్వాడి ఉపాధ్యాయిని సరళ అన్నారు గురువారం పెద్ద శంకరంపేట పట్టణంలోని తొమ్మిదో నంబర్ అంగన్వాడి కేంద్రంలో పోషన్ కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయిని మాట్లాడుతూ ప్రభుత్వ



ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాలను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు గర్భిణీ బాలింతలకు పోషక విలువల ఆహారం విషయమై ముందుకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలను వారికి వివరిస్తూ పోషక ఆహార పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి పోషక ఆహారాన్ని అందిస్తామని అన్నారు రక్తహీనత తక్కువ బరువుతో జననాలు పోషకాహారం లోపాలను తగ్గించడానికి అంగన్వాడీ కేంద్రాలు కృషి సలుపుతాయని అన్నారు ఈ భూషణ్ పక్వాడ కార్యక్రమంలో పిల్ల తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

# ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

**లక్షలాదిగా తరలి వెళదాం..**
**25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం.**

**రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి, మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి**



**మొయినాబాద్, 10 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి మాట్లాడుతూ ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది.మన పార్టీ బలోపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు కెసిఆర్ గారి చేసిన పనులే మనకు శ్రీరామరక్ష. అని అన్నారు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది.కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి వారందరికీ అండగా నేనున్నాను పార్టీ ఉంది. తండాలను గ్రామపంచాయతీలు చేసిన మహోన్నతమైన వ్యక్తి మన కేసీఆర్ ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదు. ప్రజలు ఏదో ఈ మోసపూరిత హామీలకు మోస పోయి కాంగ్రెస్‌కు ఓటేసారని ప్రజలకు మొత్తం మార్ధమైపోయిందని గ్రామాలలో చైతన్యవంతం చేసి రైతులకు జరుగుతున్న నష్టానికి మనం అండగా నిలిచి ప్రతి ఒక్కరిని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం మనందరికీ ఉందిని రానున్న స్థానిక ఎలక్షన్లో మన సత్తా చాటల్సిన బాధ్యత ఉంది.

రానున్నది మన ప్రభుత్వమే కెసిఆర్ గారిని ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కష్టపడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది.

రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి ,మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి ,కొత్త నరసింహారెడ్డి ,గునుగుర్తి జేవంత్ , ఏం ఏ రావుఫ్, కృష్ణారెడ్డి,రవి యాదవ్,మహేందర్ రెడ్డి,అంజయ్య గౌడ్, దప్పురాజు,మోరా శ్రీనివాస్,,మాణిక్ రెడ్డి,నరసింహ గౌడ్,సిహెచ్ సత్తయ్య,మహేందర్ రెడ్డి, పరమేష్,అంజాద్,మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ

- **అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం**
- **తల్లి మరియు బిడ్డ ఆరోగ్యం కోసం పోషణ పక్షం**
- **అంగన్‌వాడీలో పోషణ పక్షం: మహిళలు, పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత**
- **బలమైన సమాజానికి బలమైన ఆరోగ్యం: పోషణ పక్షం సందేశం**






**మైలర్‌దేవ్‌పల్లి 10 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శెర్లింగపల్లి ప్రాజెక్టు, మైలర్ దేవ్ పల్లి సెక్టార్ మార్కండేయ నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మజ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షంలో భాగంగా సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, గర్భిణులు, బాలింతలు మరియు రక్తహీనతతో బాధపడుతున్న వారు వీటిని తీసుకోవడం చాలా మంచిదని ఆమె పేర్కొన్నారు.

మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ చైర్మెన్ వీడం రమేష్ మాట్లాడుతూ, "అంగన్‌వాడీ కేంద్రం మా కాలనీలో ఆరోగ్య మరియు పోషకాహార అవసరాలకు ఒక ముఖ్యమైన కేంద్రంగా పనిచేస్తోంది. ఇటువంటి పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలకు సరైన అవగాహన కల్పించడం చాలా అభినందించదగ్గ విషయం. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలి.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర సిబ్బందికి మా కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము." అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రత్న, మాధవి, అనిత, లక్ష్మి, సుజాత, స్వప్న, ఏఎన్ఎం ప్రేమదేవి, ఆశా వర్కర్ సరిత, ఆర్పీ నాగమణి, హెల్పర్ శోభతో పాటు గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ సమాజ రక్షణకు సమిష్టి బాధ్యత

**తొర్రూర్, 10 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
ప్రస్తుతం మానవ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మాదకద్రవ్యాల వినియోగం ఒకటి. యువతను నశింపజేస్తున్న ఈ విషపు వలయం ను చేదించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరు పై ఉందని స్థానిక సీఐ గణేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు అధ్యక్షతన గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐ గణేష్ , ఎస్సై ఉపేందర్ హాజరయ్యారు.

సీఐ గణేష్ మాట్లాడుతూ "మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తుంది. ఇది ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. యువత, ముఖ్యంగా విద్యార్థులు, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలి. కుటుంబ సభ్యులు పిల్లలపై నిరంతరం దృష్టి పెట్టాలి" అని సూచించారు.

ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ, "ఇటీవల మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెరుగుతోంది. యువత డిప్రెషన్, ఒత్తిడి వంటి పరిస్థితుల్లోకి వెళ్లి ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. వారికి మానసికంగా సహాయం చేయడం, సానుకూల మార్గనిర్దేశం ఇవ్వడం సమాజ బాధ్యత" అన్నారు







మాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు కూడా బాధ్యత వహించాలి. స్కూళ్లు, కళాశాలలు నియమితంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో జ్ఞానం, జాగ్రత్త పెంచాలి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇప్పటికే మాదకద్రవ్యాలకు బానిసైన వారు సమాజానికి తిరిగి వచ్చేందుకు పునరావాస కేంద్రాలు, కౌన్సిలింగ్ సేవలు అవసరం. మానసిక ఆరోగ్యం కోసం వైద్యులు, సామాజిక కార్యకర్తలు కలిసి పనిచేయాలి. సమాజంలో చైతన్యాన్ని కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ గోడప్రతులు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ సమన్వయకర్త డాక్టర్ పార్వతి, అధ్యాపకులు శాంతి కుమార్, రవీందర్ రెడ్డి, వాల్యా నాయక్, సునీల్, అంజుమ్ ఆరా, కృష్ణవేణి, శ్రీనివాస్, విజయ్, రాధిక, రజిత తోపాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతీరావ్ ఫూలే అందరికీ ఆదర్శం: కొంపల్లి జగదీష్

**మైలర్‌దేవ్‌పల్లి, 10 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
భారతదేశంలోని గొప్ప నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయులు మహాత్మా జ్యోతీరావ్ ఫూలే అని రాజేంద్రనగర్ సర్కిల్ జ్యోతి రావు ఫూలే జయంతి ఉత్సవ కమిటీ సలహాదారులు కొంపల్లి జగదీష్ అన్నారు.సామాజిక న్యాయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 11వ తేదీ, శుక్రవారం ఉదయం 8 గంటలకు రాజేంద్రనగర్ ఫూలే విగ్రహం వద్ద జ్యోతిరావు ఫూలే జయంతిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ, ఈనాటికి కూడా ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు నడవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ ఈ జయంతి వేడుకల్లో పాల్గొని



విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు ఫూలే చేసిన కృషిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని ఆయన అన్నారు.

ఈ వేడుకలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఒక వేదికగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




# మణికొండలో బీజేపీ గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డిలు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపాలిటీలోని 13, 14, 15, 16వ వార్డులలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, మాజీ ఎంపీటీసీ ఎం.రాఘవరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏ.అనితదేవి, మాజీ కౌన్సిలర్ వందననాగేష్, ఆప్షన్ మెంబర్ జై, లక్ష్మి, సిహెచ్ ఇందిరా, పి.సత్యనారాయణ, శంకర్‌సింగ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జి.వినోద్, ఏ.రాములు, ఆనంద్‌రావు, బస్తీ దవాఖానా సిబ్బంది యాదమ్మ, దీపిక, రంజిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్ట్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
అత్తాపూర్‌లో గంజాయి కలకలం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అత్తాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్‌కు చెందిన జాకీర్ స్థానికంగా విద్యార్థులను టార్గెట్గా చేసుకొని క్రయవిక్రయాలు చేస్తున్నాడు. మహారాష్ట్రలోని అమరావతి నుంచి గంజాయిని లగేజ్ బ్యాగ్ లో దాచి ట్రైన్ లో స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు జాకీర్ ను అరెస్ట్ చేసి ఎన్డిపిఎస్ కేసు నమోదు చేశారు.

# నిబంధనలు పాటించకపోతే కఠినంగా వ్యవహరిస్తాం

**రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం**

**గండిపేట్,10 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
నిబంధనలో పాటించకుండా తిరుగుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవడం ఖాయమని రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్, శివారు, మున్సిపాలిటీలు కార్పొరేషన్ పరిధిలో తిరుగుతున్న చెత్త సేకరణ వాహనాలపై దృష్టి పెట్టామన్నారు. వాహనాలు రిజిస్ట్రేషన్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు టాక్స్ చెల్లించనట్లు ఫిర్యాదు ఉండడంతో అప్రమత్తమైనట్లు వివరించారు వాటిని సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. 200% పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు. 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాహన యజమానులు



గ్రీన్ టాక్స్ చెల్లించి రీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కాలం చెల్లిన వాహనాలను సైతం గుర్తించి చర్యలు చేపడతామన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇస్తే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరిగితే మోటర్ వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.





# న్యాయం కోసం రోడ్డెక్కిన కొండాపురం గ్రామస్థులు

- బుధవారం రాత్రి కొండాపురం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామవాసి మహిళ మృతి
- న్యాయం చేయాలని కోరుతూ గ్రామంలోని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిపై బైఠాయిం ధర్నా చేసిన గ్రామస్తులు, బంధువులు
- దాదాపు 2 గంటలకు వరకు ధర్నా - భారీగా నిలిచిపోయిన వాహనాలు
- రంగంలోకి దిగిన యాదాద్రి ఏసిపి రమేష్
- బంధువులతో, గ్రామస్తులతో సామరస్యంగా మాట్లాడి ధర్నా విరమించేలా చేసిన స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కొండాపురం గ్రామంలో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. బుధవారం రాత్రి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొండాపురం గ్రామానికి చెందిన గుడ్డేడి నరసమ్మ (60) మహిళ రోడ్డు దాటుతుండగా మారుతి బ్రీజా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. ఆ మహిళ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు, బంధువులు రాయగిరి - మోత్కూర్ రహదారిలో కొండాపురం గ్రామ వద్ద రహదారి బైటాయించి దాదాపు రెండూ గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాతో భారీగా ట్రాఫిక్ జామైంది.

ఘటనా స్థలానికి చేరుకున్న భారీ పోలీసు బృందం ధర్నాని విరమింప చేసే ప్రయత్నం చేయగా గ్రామస్తుల నుండి వ్యతిరేకత రావడంతో అలానే కొనసాగింది. చివరికి యాదాద్రి ఏసిపి రమేష్



రంగంలోకి దిగి, గ్రామస్తులతో స్థానికులతో మాట్లాడి ధర్నా విరమించేలా సామరస్యంగా ప్రయత్నం చేశారు.

దాదాపు రెండు గంటల తర్వాత తర్వాత ధర్నా గ్రామస్తులు విరమింప చేశారు. ఈ ధర్నాలో కాసేపు పోలీసులకు గ్రామస్తులకు మధ్య వాగ్వాదం నెలకొంది. స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ గ్రామస్తులతో బంధువులతో సామరస్యంగా మాట్లాడి ఉద్రిక్త వాతా వరణాన్ని చల్లబరిచారు. అయితే మాకు న్యాయం కావాలంటూ పోలిసులు కేసు నమోదు చేయకుండా నిందితుడిని కావాలనే దాచిపెడుతూ మాకు అన్యాయం చేస్తున్నారని బంధువుల ,గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## త్వరలో నిందితుడిని పట్టుకుంటాం



కొండాపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణం అయిన వ్యక్తిపై బాధితురాలి కొడుకు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. త్వరలో నిందితుణ్ణి పట్టుకొంటాం..చట్టపరమైన చర్యలు తీసుకొంటాం..

**- మోటకొండూర్ ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్**

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**

రైతులు ఎవరూ అధైర్యపడవద్దని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో పి ఎ సి ఎస్ వంగపల్లి,ఆలేరు పి ఎ సి ఎస్ పరిదిలోని అమ్మనబోలు లో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ యాసంగి సీజన్ లో రైతులు ఎవరూ ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశ్యంతో సాధ్యమైనంతవరకూ గందమల్ల రోజర్వాయర్ ద్వారా చేరువులు నింపినట్లు, ఎండాకాలంలో కూడ ఆలేరు వాగును పారించి రైతుల కళ్ళలో ఆనందం చూసినట్లు తెలిపారు. రాబోయే కాలంలో రైతుల కోసం అన్ని గ్రామాలలో సాగునీరు అందించే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు.

రైతులు దళారులకు వరి దాన్యం తక్కువ ధరలకు అమ్మవద్దని,ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దత్తు ధర పోందాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,ఆలేరు పి ఎ సి ఎస్ చైర్మన్ మౌలగాని మల్లేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు,జిల్లా పరిషత్ సి ఈ ఓ శోభా రాణి ,తహసిల్దార్ నాగ జ్యోతి,యం పి డి ఓ ఇందిర,ఎ ఓ రమాదేవి, ఆర్ ఐలు ఆసీఫ్,రామారావు,జిల్లా, మండల నాయకులు డాక్టర్ కంకాల ఎలేందర్, కోంతం మోహన్ రెడ్డి, నేమ్మాని సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ, బుగ్గ కొమురయ్య, బీస కృష్ణంరాజు, పన్నాల నర్సిరెడ్డి, నాయిని రామచంద్రా రెడ్డి,లోట్ల విఠల్ రెడ్డి, దాసరి సత్తిరెడ్డి,కోల క్రిష్ణ, ఎగమాటి అంజిరెడ్డి, సామ రవీందర్ రెడ్డి,రాంరెడ్డి, జాన్ రెడ్డి, క్యాసగల్ల చందు,నలమాస విశ్వనాథం శీల బాల క్రిష్ణ,మండల మహిళా ససంఘం అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అంబెడ్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తుంది

**- ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య**

**అమ్మనబోలులో జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:**

అమ్మనబోలు గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తూ మండలం లోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన గురువారం మోట కొండూర్ మండలంలోని అమ్మనబోలు లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గోని అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్బంగా కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి క్యాసగల్ల స్వామి ఇంటి ఆవరణలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో వండిన వంటకాలు దళితులతో కలిసి సహ పంక్తి బోజనం చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం ను బి జే పి నాయకులు జై శ్రీరామ్ అనే నినాదంతో ప్రజలకు మత



ప్రచారం చేయడాన్ని ప్రతిఒక్కరు తిప్పికోట్టాలని అన్నారు.దేశంలో కాంగ్రేస్ పాళిత రాష్ట్రాలలో ఒక మాదిరిగా బి జే పి పాలిత రాష్టాలలో మరోక రీతిగా పరిపాలన సాగిస్తూ అంబెడ్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి టి ఆర్ ఎస్ నాయకులు జీర్ణించుకోలేక అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను చిత్త శుద్దితో అమలు చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు సౌకర్యం,200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500రూపాయలకే గ్యాస్ ,రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ తదితర పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అంచలంచెలుగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, డాక్టర్ కంకాల ఎలేందర్, జిల్లా నాయకులు కోంతం మోహన్ రెడ్డి, నేమ్మాని సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ, బుగ్గ కొమురయ్య, క్యాసగల్ల చందు,నలమాస విశ్వనాథం శీల బాల క్రిష్ణ,మండల మహిళా ససంఘం అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఎం నిరసన**

**రామన్నపేట, ఏప్రిల్ 10(వార్తా వేదిక సూర్య):**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతుందని సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్ అన్నారు.

గురువారం కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ సీలిండర్ తో నిరసన తెలిపారు. పెరిగిన గ్యాస్ ధర మూలంగా సాధారణ ప్రజలు ఇల్లు కడవలసిన పరిస్థితి నెలకొన్నదని, ప్రతిరోజు పెంచుతూ సామా న్యుల నడ్డివిరుస్తుందని అన్నారు.

వెంటనే పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొట్లచెరువు నాగయ్య,సాగర్ల శేఖర్, గుణగంటి మల్లేశం,శానగొండ రాము, ఆకిటి మల్లేశం, జాల లక్ష్మయ్య,మహిళా శాఖ కార్యదర్శి ఎర్ర సుమలత,పొట్ల చెరువు గాయత్రి, సాగర్ల అండాలు,కొత్త లక్ష్మమ్మ, వీరమల్ల ఎంకమ్మ,జల్లెల పార్వతమ్మ,జల్లెల బొందమ్మ, తొండ మంజుల, మోర సంధ్య, ఐలాపురం లక్ష్మమ్మ, ఆకిటి బుచ్చమ్మ, పోషగోని మమత, పోషగొని ఐలమ్మ, బుర్ర పుష్ప, వీరమల్ల రూప, బాతరాజు లలిత, మోటే భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.







## మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్‌లు

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 10,(వార్త వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఉప్పలపహడ్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ దశదిన కార్యక్రమంలో భాగంగా వారి ఫోటోకి నివాళి అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్,లాగ్గాని రమేష్ గౌడ్,



నాయిని నర్సింహారెడ్డి, పెసరు గోపాల్ రెడ్డి,కల్వల అంజయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోత్తోజు యశ్వంత్,బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బెజ్జనబోయిన మహేష్,నిమ్మనగోటి గణేష్,ఆకుల బాలరాజు,బుర్ర జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 లో మంజురైనా మంచినీటి సరఫరా నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**- ఎస్ ఈ. వెంకటేశ్వర్లు**

**మోత్కూరు ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 ద్వారా మంజూరైన నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మాణం చేస్తున్న మంచినీటి సరఫరా ట్యాంక్ ను పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ.వెంకటేశ్వర్లు పరిశీలించారు అదేవిధంగా మోత్కూరు మున్సి



పాలిటీలో పూర్తిచేసిన రోడ్డు నిర్మాణం పనులను, కల్వర్టు నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం ద్వారా నిర్మాణం చేస్తున్న మంచినీటి సరఫరా ట్యాంక్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్, డి.ఈ.ఈ మనోహర, ఏ. ఈ సురేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కారుపోతుల శ్రీనివాస్,, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మందుల షామేల్ మోత్కూరు రాక

**మోత్కూరు ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య)**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ ,జయంతి సందర్భంగా నేడు మోత్కూరులో ఉదయం 11:00గంటలకు జరిగే ఉత్సవాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పాల్గొంటారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంధ్రు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, ఎన్.ఎస్. యు. ఐ. యూత్ కాంగ్రెస్ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 10/04/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 19,47,072/-**

**శ్రీ స్వామి వారికి 1000 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 50,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 68,900/- |
| కైంకర్యములు | - | 700/- |
| సుప్రభాతం. | - | 6,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 86,400/- |
| వ్రతాలు | - | 43,200/- |
| వాహన పూజలు | - | 5,200/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 10,450/- |
| పాతగుట్ట | - | 12,340/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,73,000/- |
| యాదఋషి నిలయం | - | 43,610/- |
| సువర్ణ పుష్పార్చన | - | 24,748/- |
| శివాలయం | - | 5,300/- |
| శాశ్వత పూజలు. | - | 10,000/- |
| పుష్కరణి | - | 450/- |
| ప్రసాదవిక్రయం | - | 5,71,010/- |
| లాకర్స్ | - | 240/- |
| అన్నదానం | - | 14,624/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 7,00,000/- |
| ఇతరములు | - | Nill |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# రామన్నపేట మండల అభివృద్ధికి 30 కోట్లు మంజూరు చేయాలి

## - సిపిఐ డిమాండ్

**రామన్నపేట ఏప్రిల్ 10(వార్తా వేదిక సూర్య)**

రామన్నపేట నియోజకవర్గం రద్దు అయినకా నుండి అభివృద్ధి చెందడంలో ఆమడ దూరంగా ఉన్నది రామన్నపేట మండలంలోని గ్రామాలలో రోడ్లు సరిగా లేక కొన్ని గ్రామాలకు సిసి రోడ్లు కూడా లేక ఉన్న సిసి రోడ్లు శిథిల వ్యవస్థ గా మారినై మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లాలన్న గ్రామాలలో ఉన్న ప్రజలు విద్యార్థులు రామన్నపేట మండల కేంద్రానికి రావాలన్న విద్యార్థులు పరీక్షలు రాయాలన్నా బస్సు సౌకర్యం లేదు విద్యార్థులు గాని ప్రజలు గాని ప్రైవేటు వాహనాలను తీసుకొని రావడం జరుగుతుంది గ్రామాలలో మంచినీటి ట్యాంకులు శిథిల వ్యవస్తంగా

మారినవి ఇట్టి పరిస్థితుల్లో మండల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 30 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కమిటీ మరియు జిల్లా నాయకులు రెబ్బసు రాములు ప్రభుత్వాన్ని కోరారు.గ్రామాలలో ఎండాకాలం తీవ్రంగా ఉన్న చేత భూగర్భ జలాలు అడుగంటి పోయాయి మూసి కాలువల నీరు




తగ్గిపోయింది గతంలో నిర్మించిన మంచినీళ్ల ట్యాంకులు మూసి కాలువల కలవర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి పంట పొలాలు ఎండుతున్న తరుణంలో రైతులు ప్రైవేట్ నీళ్ల ట్యాంకుల ద్వారా పంట పొలాలకు అందిస్తున్నారు .రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు రోడ్డు వెడల్పు లేక ఎన్నారం నుండి బాచుపల్ల సూరారం తుర్కపల్లి అమ్మనవోలు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు నిధులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు .తక్షణమే నిధులు కేటాయించి ఎన్నారం వరకు తురకపల్లి అమ్మనుబోలు వరకు రోడ్డు అభివృద్ధి చేయాలని సూరారం గ్రామ పరిధిలో బాచుపుల తుర్కపల్లి కలిపి సూరారంలో పల్లె దాబాఖానా ఏర్పాటు చేయాలని అదేవిధంగా మండలంలో మారుమూల గ్రామాలైన నిదాన పెల్లి లక్ష్మాపురం సర్ నేను గూడెం ఉత్తర గ్రామాలలో పల్లె ధాబాకానులు ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న గ్రామాలలో అభివృద్ధి లేదు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాలే గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు తన సొంత నిధులతో కొన్ని కొన్ని అభివృద్ధి చేసిన వారికి ఇప్పటివరకు నిధులు రాక అనేక మంది కుటుంబాలు వీధిన పడ్డారు అని అన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మోత్కూరు, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**

భారతీయ జనతా పార్టీ45వ వ్యవస్థాపక దినోత్సవ పురస్కరించుకొని గురువారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ బూత్ లో బూత్ అధ్యక్షులు బీసు,మధు పార్టీ జెండా ఆవిష్కరించారు .అనంతరం గ్రామ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా సాయి నగర్ కాలనీ వాసులను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా సాయి బాబా దేవాలయ పరిసరాల్లో శుభ్రం చేశారు.

బి.జె.పి మోత్కూరు పట్టణ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల



ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య., ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ చేకూరి మల్లేశం ,అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న మహిళా నాయకురాలు మరాఠి విజయలక్ష్మి ,మధు సోమేశ్వరి ,ఏషబోయిన రమణ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము, పట్టణ నాయకులు ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ ,బీసు మధు ,టంగుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో

# ఆత్మకూరు మెయిన్ రోడ్డు వద్ద చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ప్రయాణికులు కోసం మరియు ప్రజల కోసం వెసవి కాలం దృష్టిలో ఉంచుకుని కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాని ఏర్పాటు చేయడం జరిగింది సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చలి వేంద్రాన్ని అందరూ వినియోగించుకోవాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బీఆరెస్ జిల్లా నాయకులు కోరె భిక్షపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు & కూరెళ్ళ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్,యాస ఇంద్రారెడ్డి, పారుపల్లి తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొడిమాల యాదగిరి గౌడ్, మండల నాయకులు గనగాని మల్లేశం గౌడ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కొత్తోజు యశ్వంత్, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, శ్రీ సాయి సేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల




సైదులు, పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరె వెంకన్న, కొండపల్లి అబ్బసాయిలు, గట్టు శంకర్, బీఆరెస్వి మండల సెక్రటరీ జనరల్ గజ్జల్లి మహేష్,దుంప పరుశరాములు,ఏలిమినేటి ఎలెందర్, బీఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,శిగ మల్లేష్ ,బొంత విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సి.పి.ఎం నిరసన

**మోత్కూరు ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఈ మేరకు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో వలిగొండ తొర్రూరు ప్రధాన రహదారిపై వంట గ్యాస్ పెంపుపై వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఇంధన ధరల పెరుగుదలతో ప్రజల జీవన పరిస్థితులు మరింత కష్టతరంగా మారాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులను గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా పెంచిన వంటగ్యాస్ 50 రూ.. ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దాడి పెళ్లి ప్రభాకర్, వెండి యాదగిరి, కొంపెల్లి ముత్తమ్మ, గంగయ్య, సైదులు, సోమరాజు తదితరు పాల్గొన్నారు.

# ధర్మేందర్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యేలు పరామర్శ

**మోత్కూరు ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ



ఇటీవల అనారోగ్యంతో మరణించింది. గురువారం నాడు దాచారం గ్రామంలో పిచ్చమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యేలు గాదారి కిషోర్ కుమార్ ,బూడిద బిక్షమయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు చింతల వెంకటేశ్వరరెడ్డి, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , రచ్చ లక్ష్మీనర్సింహ్మా రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ధర్మేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని మనోధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్ర నాథ్, కొనతం యాకుబ్ రెడ్డి, అండెం రాజిరెడ్డి, పానుగళ్ళ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ

### మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**

కంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచుతూ పెద ప్రజల విరుస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు.పెంచిన గ్యాస్ , పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంతర్జాతయంగా గ్యాస్ చమురు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో మాత్రం డీజిల్ ,పెట్రోల్, ధరలు పెరగడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గించి ఒకేసారి పెంచడంతో పేద ప్రజలపై భరించలేని భారం పడిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి మత రాజకీయాలపై ఉన్న శ్రద్ధ సామాన్య ప్రజల జీవితాలపై లేదని విమర్శించారు.పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

లేనిచో సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తా అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న ,ఆలేటి బాలరాజు ,బీరకాయల మల్లేష్ ,సూదగాని వెంకన్న ,పల్లె శీను, బోలగాని అశోక్, జీవికలపల్లి పాండు, సిద్దుల కుమారస్వామి, జీవికలపల్లి గణేష్, బీరకాయల నరసింహ, బీరకాయల పోశయ్య ,కట్ల శీను, నరసింహ చారి ,గిరబోయిన గణేష్, తదితరులు పాల్గొన్నారు.










# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వలిగొండ ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య):**

విద్యార్థులు ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పారా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ అన్నారు. గురువారం న్యాయ సేవా ఆదేశానుసారం మండల పరిధిలోని లోతుకుంటలోగల మాడల్ పాఠశాల, కళాశాల సందర్శించి ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేయబోయే లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉపయోగం గురించి, న్యాయ సేవ వినియోగం గురించి, విద్యా హక్కు చట్టం పై, గృహ హింస చట్టం పై, బాల్య వివాహాల పై, డ్రగ్స్ వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానుగంటి శ్రీశైలం, పాఠశాల ప్రిన్సిపాల్ రహీస్ ఉన్నీసా బేగం, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలి

**వలిగొండ ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య):**

గర్భిణీలు పౌష్టికారమైన ఆహారం తీసుకోవాలని మహిళా శిశుసంక్షేమ శాఖ సూపర్వైజర్ గోద ధనమ్మ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని అంగన్వాడీ 2 కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు పోష్టికరమైన ఆహారం పై, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించి పుట్టిన బిడ్డకు వెంటనే




ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలని, ఎక్కువ మొత్తంలో పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాల విజయ, ఆయా షాహీన్, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి వివాహానికి 50 కిలోల బియ్యం అందజేసిన డి.సి.సి ఉపాధ్యక్షులు సోమిరెడ్డి

**మోత్కూరు, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**

మోత్కూరు పట్టణంలోని కాశవారి కాలనీలో షేక్ కరీం బి , మదర్ దంపతుల కుమార్తె వివాహానికి 50 కిలోల బియ్యాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల



సోమిరెడ్డి పంపించిన బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ ,ఎన్..ఎస్ ..యు..ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్,, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవిశెట్టి కిరణ్ యాదవ్,, ఆలకుంట్ల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

### పల్లెర్లలో అంగన్వాడి సెంటర్లో

# పోషణ పక్షం కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 10,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణిశ్రీ పాల్గొన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలోనే అధిక పోషకా పదార్థాలు ఉంటాయాని గర్భిణీలు బాలింతలు ఈ ఆహారాన్ని తిసుకొవకోవాలని అన్నారు. గర్భవతులు బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. తల్లులకు బాలికలకు మిల్లెట్స్ గురించి రక్తహీనత చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాధవి అండాలు మేఘాలత మరియు చిన్నారులు తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.






# గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**బిబి సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ**

మునుగోడు ఎప్రిల్10(వార్త వేదిక సూర్య): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారంచండూరు మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గ్యాస్ బండతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు2024 నుంచి తగ్గాయని, కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పైరూ. 50 రూపాయలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడమేమని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజల పైన భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గించేవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కే, నరసింహ, గౌసియా బేగం,సిపిఎం నాయకులు బల్లెం స్వామి, ఈరటి వెంకటయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లగంటి లింగస్వామి, అలివేలు, చంద్రమ్మ, రవమ్మ, రమేష్,ఇర్గి యాదయ్య, గండూరి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# 27న వరంగల్‌లో రజతోత్సవ సభను జయప్రదం చేయండి..

**- బహిరంగ సభను ఉద్దేశించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ప్రభాకర్ రెడ్డి**

నాంపల్లి ఏప్రిల్ 10 న్యూస్(వార్త వేదిక సూర్యా): మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి నాంపల్లి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది....
ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మునుగోడు ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు



శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది.
అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ స్వరాష్ట్రాన్ని సాధించి తెలంగాణను సంక్షేమంలో అగ్రగామిగా నిలబెట్టి ప్రతి గడపగడపకు తమ సొంత పార్టీగా విజయవంతంగా ముందుకు సాగడం అభినందనీయం.

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 15 నెలల నుండి ప్రజలను మోసాల గురి చేస్తూ ఏ సంక్షేమ కార్యక్రమం పూర్తిగా అమలు చేయకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో వీటన్నింటిని క్రోడీకరించి కాంగ్రెస్ పార్టీపై సింహ గర్జన పూరించే విధంగా భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు భారీ బహిరంగ సభ ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి నాంపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**- దుబ్బ రవి పందుల భాస్కర్**

మునుగోడు ఏప్రిల్ 10(వార్త వేదిక సూర్య): మునుగోడు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుబ్బ రవి పందుల భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం కేక్



కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి జిల్లా నాయకుడు పాల్వాయి జితేందర్ రెడ్డి మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ళ సైదులు,మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, పందుల మల్లేష్, మాజీ వార్డ్ నెంబర్ పందుల నరసింహ, సాగర్, సునీల్ సులేమాన్, సింగం గిరి, పందుల ఉదయ్, వరుకుప్పుల వెంకన్న, పందుల గంగాధర్,దుబ్బ ప్రభాకర్, ఈద పవన్, ఎల్లేష్, పందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదు..
# ఇది కాంగ్రెస్ కరోనా పాలన

- నల్లగొండ జిల్లా కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండరు
- ప్రజల, ప్రతిపక్ష నేతల ఫోన్లు ఎత్తరు.
- మంత్రి వెంట తిరుగుతూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసారు.
- కరెంట్ కోతలు పెరిగి పోయాయి.
- సన్న వడ్లకు బోనస్ అడ్రెస్ లేదు
- నల్లగొండ జిల్లాకు చెందిన సివిల్ సప్లై మంత్రి ఏమి చేస్తున్నారో చెప్పాలి
- ఆరు గ్యారంటీలతో పాటు ఏది అమలు చేయడం లేదు
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి
- బిఆరెస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన భూపాల్ రెడ్డి





నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య): నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరంగల్ సభకు అన్ని గ్రామాలు, వార్డుల నుంచి బిఆరెస్ కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

దీని కోసం ఈ నెల 13 న నల్లగొండ లక్ష్మి గార్డెన్స్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. 2001 లో కెసిఆర్ ఒక్కడిగా బయటకు వచ్చి తెలంగాణ రాష్ట్రం కోసం లక్షల సైన్యాన్ని కదిలించారు. 14 ఏండ్లు శ్రమించి ఢిల్లీ పెద్ద మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించారు.తెచ్చిన తెలంగాణ అభివృద్ధి కోసం కెసిఆర్ నే సీఎం కావాలని ప్రజలు గెలిపించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశం మేరకు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల ఆకాంక్ష ల మేరకు తీర్చి దిద్దారు.సమైక్య పాలనలో కరెంట్ లేక, నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని సొంత రాష్ట్రంలో ఒక్కొక్కటి పరిస్కారం చేస్తూ వచ్చారు. మిషన్ కాకతీయతో సాగునీరు, ఉచిత కరెంట్, పెట్టుబడి సాయంగా రైతు బంధు లాంటివి ఎన్నో చేసి రాష్ట్రాన్ని వ్యవసాయంలో దేశంలోనే అగ్రగామిగా తీర్చి దిద్దారు.

కరోనా లో సైతం మద్దతు ధరకు ధన్యం కొన్నారు.

2 వేల పెన్షన్, కళ్యణలక్ష్మి, కెసిఆర్ కిట్స్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు.

కెసిఆర్ పాలన లో ప్రజలు సంతోషం గా ఉన్న సమయం లో తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తూ అధికారం లోకి వచ్చారు.కానీ నేటికీ ఆరు గ్యారంటిలతో పాటు ఏది అమలు చేయడం లేదు.15 వేల రైతుభరోసా, 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 4వేల పెన్షన్ ఏది ఇప్పటికి నెరవేర్చలేదు.కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదు ఇది కాంగ్రెస్ కరోనా పాలన.ధాన్యం రైతుల ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. రైతులను గాలికి వదిలేసారు.జిల్లా మంత్రులు కొనుగోళ్ళ పై ఒక్కనాడు కూడా సమీక్షా చేయలేదు. రైతులను గాలికి వదిలేసి గాలి మోటార్ల లో తిరుగుతున్నారు.

నాడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నపుడు ముందే ధాన్యం కొనుగోళ్ల పై రివ్యూ చేస్తూ పకడ్బందీగా వ్యవహరించారు. కానీ నేడు దొడ్డు ధాన్యం కూడా మిల్లులకు అమ్ముకునే దుస్తుతి దాపూరించింది. 1800 లకే

అమ్మునుకుంటున్నారు.సన్న వడ్లకు బోనస్ అడ్రెస్ లేదు. ప్రభుత్వ తీరుతో రైతులు సన్నలకు బోనస్ కాదనుకుంటూ మిల్లర్లకే అమ్ముకుంటున్నారు. జిల్లాకు చెందిన సివిల్ సప్లై మంత్రి ఏమి చేస్తున్నారో చెప్పాలి. మరో మంత్రి తాగి ఊగడం, గాలిమోటర్ల లో తిరగడం తోనేసరిపోతుంది. ప్రభుత్వ తీరుతో, మంత్రుల నిర్లక్ష్యం తో నల్లగొండ జిల్లాలో ఒక్కో రైతు వేల రూపాయలు నష్టపోతున్నారు. నేటికీ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయలేదు. ఓపెన్ చేసినా కొనుగోళ్లు స్టార్ట్ కాలేదు.

జిల్లా కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండరు. ప్రజల, ప్రతిపక్ష నేతల ఫోన్లు ఎత్తరు. మంత్రి వెంట తిరుగుతూ ప్రజల సమస్య లను గాలికి వదిలేసారు.

కలెక్టర్ వ్యవహారం ఇలా ఉంటే ఇతర అధికారులు ప్రజలకు ఏమి జవాబుదారి తనం వహిస్తారో ఆలోచించాలి.రైతుల ఇబ్బందులపై వెంటనే దృష్టి సారించాలి. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.లేకుంటే బిఆరెస్ ఆధ్వర్యంలో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వం వెంట పడతాం. మిషన్ భగీరథ నీటిపై నిర్లక్ష్యం. చాలా గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ ను సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి.గ్రామాల్లో సర్పంచ్ లు లేక పాలన కుంటు పడింది. ప్రజల సమస్యలు పట్టించుకునే వారు లేరు.

**కరెంట్ కోతలు పెరిగి పోయాయి.**

వీటిపై కలెక్టర్, జిల్లా అధికారులు తక్షణమే రివ్యూ చేయాలి.ఇంకా ఈ ప్రెస్ మీట్ లో... రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మాజి ఏ ఎం సి చైర్మన్ బొర్ర సుధాకర్, జేపీసీ జి వెంకటేశ్వర్లు.. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ ముందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా బొజ్జ వెంకన్న నారబోయిన బిక్షం,.. మాజీ జెడ్పిటిసిలు తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి.. సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, ముఖ్య నాయకులు కంచనపల్లి రవీంద్రరావు లొడంగి గోవర్ధన్, కొండూరు సత్యనారాయణ, గాదె రామ్ రెడ్డి,సిరిగిరి వెంకట్ రెడ్డి,జమాల్ ఖాద్రి, జాఫర్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు.. దేప వెంకటరెడ్డి అయితగోని యాదయ్య, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్ రావుల శ్రీనివాసరెడ్డి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, అశోక్,మెరుగు గోపి, కందుల లక్ష్మయ్య, పిన్నపు రెడ్డి మసూదన్ రెడ్డి యాట జయప్రద రెడ్డి,కొప్పోలు విమలమ్మ, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, కదారి కృష్ణయ్య, ఊట్కూరు సందీప్ రెడ్డి, నామా నగేష్ శ్యాంసుందర్ షబ్బీర్ పెరికే యాదయ్య దొడ్డి రమేష్ పేర్ల అశోక్.. చినగొని యాదగిరి,కన్నబోయిన నగేష్, రుద్రాక్ష వెంకన్న, వంటల నగేష్ ఆగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి: సిపిఎం

**కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన**





నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య): కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర ప్లే కార్డులతో గ్యాస్ సిలిండర్ పక్కనపెట్టి కట్టెల పొయ్యి పై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రపంచ వ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికే సామాన్యులకు ఉపాధి అవకాశాలు లేక, వస్తున్న కొద్దిపాటి వేతనాలు ఏమాత్రం సరిపోక, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను భరించలేని ఈ పరిస్థితుల్లో, గ్యాస్ కు 50 రూపాయలు పెంచి పేదలపై భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్న కార్పొరేటు శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, కోట్లాది రూపాయలు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తూ పేదలపై భారాలు మోపడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను, గ్యాస్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరితో కలిపి ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యం డి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి మండల కార్యదర్శి నలపరాజు సైదులు సీపీఎం నల్లగొండ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు, గాదేనరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్ ,పాలాది కార్తీక్ సలివోజు సైదాచారి, భూతం అరుణ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ బొల్లు రవీంద్ర కుమార్, కునుకుంట్ల ఉమారాణి, సీత వెంకటయ్య ,ఆవుల గిరి, కత్తుల యాదయ్య, జేరిపోతుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా విప్లవ సాంస్కృతిక యోధుడు "కామ్రేడ్ కానూరి"



నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య): అరుణోదయ వ్యవస్థాపకుడు, విప్లవ కవి, గాయకుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (కానూరి తాత) 10వ వర్ధంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో కామ్రేడ్ కానూరి తాత చిత్రపటానికి అరుణోదయ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాయి కృష్ణ పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కల కళ కోసం కోసం కాదు, కళ ప్రజల కోసమని, తన ఆట -పాట- మాట ద్వారా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో వెనుకబడిన పీడిత ప్రజలను చైతన్యవంతం చేయడంలో కామ్రేడ్ కానూరి తాత ఎనలేని కృషి చేశారని అన్నారు. పాటల కల్పతరువు, సమరంలో అమరత్వం చెందిన మృతవీరుల త్యాగాల గానానికి ప్రాణం పోసి, గతకాల స్మృతులను తట్టి లేపేందుకు, మట్టి పొత్తులలో విరబూసిన విప్లవ కవి, గాయకుడు కామ్రేడ్ కానూరి తాత అని అన్నారు. అణగారిన ప్రజల పక్షాన తన కలాన్ని, గలాన్ని ఎక్కిపెట్టి అనేకమంది కవులు, కళాకారులను తయారు చేసిన వాడు కామ్రేడ్ కానూరి తాత అని అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటాలలో, భారత విప్లవోద్యమంలో పాట- పాట ప్రాధాన్యతను గుర్తించి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపన కోసం విప్లవ కవి, గాయకులను ఏకం చేసి నిర్మాణం చేసినవాడని తెలిపారు. అర్ధ శతాబ్దపు అరుణోదయ ప్రస్థానంలో కానూరి తాత పాత్ర ప్రముఖమైనదని, ఆయన శైలి ప్రత్యేకమైనదని, విభిన్న కళారూపాలను సృష్టించడంలో, వాటిని రక్తి కట్టించడంలో కాకలు తీరిన కమ్యూనిస్టు కలం యోధుడు అని అన్నారు. నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల ప్రభావంతో ఆవిర్భవించిన అరుణోదయ కళా సంస్థకు వ్యవస్థాపక అధ్యక్షుడైనాడని, తెలుగు నేలమీద కళాన్ని జులిపించిన కమ్యూనిస్టు కళాకారులలో తొలి తరానికి చెందిన వాడని, అనేకమంది విప్లవ కళాకారులకు శిక్షణ ఇచ్చి నేటి కళాకారులుగా తీర్చిదిద్దాడని, కామ్రేడ్స్ అరుణోదయ రామారావు నాగన్న లాంటి ఎంతోమంది కళాకారులు అతని శిష్యరికంలో ఎదిగిన వారేనని అన్నారు. నేడు దేశంలో బిజెపి మతోన్మాద పాసిస్తూ పాలన ప్రజా సాంస్కృతిక ఉద్యమాన్ని, జానపద కళారూపాలను విధ్వంసం చేస్తూ వికృత ఆనందం పొందుతుందని దుయ్యబట్టారు. హిందూ మతం పేరుతో మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని, ప్రజా చట్టాలను నిర్వీర్యం చేస్తూ నియంత, నిరంకుశ, పాసిస్తూ పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజా విప్లవ సాంస్కృతికోద్యమం ద్వారా మతోన్మాద పాసిస్తూ పాలనను తిప్పి కొట్టాలని, విప్లవ భావజాల వ్యాప్తి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. భూస్వామ్య, సామ్రాజ్యవాద, విష సంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ, అరుణోదయ, ప్రజా సంఘాల నాయకులు ఇందూరు సాగర్, గజ్జి రవి, మామిడోజు ఎంకన్న, బండారు వెంకన్న, బొంగరాల నరసింహ, పుట్ట సత్తయ్య, పిట్టల అనిల్, కల్లూరి అయోధ్య, ప్రభాకర్, సాయినాథ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడి, అణిచివేత వివక్షతల నిర్మూలనకై పోరాడుదాం: తుమ్మల వీరారెడ్డి

**మే 20 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి:సలీం**



నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య):: సామాజిక అనిచివేత శ్రమదోపిడి కుల వివక్షత నిర్మూలనకై నిరంతరం కార్మిక వర్గం పనిచేయాలని, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం దొడ్డి కొమురయ్య భవన్లో. సిఐటియు నల్లగొండ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో. న్యాయం-సిఐటియు అవగాహన అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి భారతదేశ వ్యాప్తంగా కుల వ్యవస్థ మన దేశాన్ని పట్టిపీడిస్తుంది, మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని, ఒక దుర్మార్గమైన ఆలోచన బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. కుల, మత, వర్గ విభేదాల వల్ల కార్మిక వర్గం ఐక్యతకు భంగం కలుగుతుందని తెలియజేశారు. ఇప్పుడున్న సమకాలీన పరిస్థితుల్లో రాజ్యాంగం ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. దేశవ్యాప్తంగా మే 20వ తారీకు నాడు సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుంది,100 ఏళ్ల కింద సాధించుకున్న కార్మిక హక్కులను ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కాలరాసే ప్రయత్నంచేస్తున్నది. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని, బిజెపికి ఇదొక చెంపపెట్టు లాగా ఉండాలి అని అన్నారు.సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యతతోనే పని ప్రదేశాల్లో కనీస వేతనాలు, యూనియన్ పెట్టుకునే హక్కులు, పీఎఫ్, బోనస్ ఇతర చట్టాలన్నిటి కూడా ఈరోజు బిజెపి ప్రభుత్వం కార్మికులకు లేకుండా చేయాలని, ఒక దురుద్దేశంతోనే ఈ కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తున్నదని, దానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని అన్నారు. నల్లగొండ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో జరగబోయే అన్ని కార్యక్రమాల్లో కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని జరగబోయే నిరసన కార్యక్రమాలు మే 20న సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని యూనియన్ జనరల్ బాడీ మీటింగ్లు గేటు మీటింగ్లు కార్యకర్తల వద్ద సమావేశాలు నిర్వహించుకుని మే ఒకటో తారీకు నాడు మేడే కార్యక్రమాలు నిర్వహించుకుంటూ మే 20వ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె తారీకు వరకు ఆ దఫాల వారిగా నిరసన కార్యక్రమాలు చేయడానికి కార్మికులందరూ నా నాయకులందరూ సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.సిఐటియు సమన్వయ కమిటీ కన్వీనర్ దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో ఉండే మన అనుబంధంగా ఉండే అన్ని సంఘాలు కూడా తమ యొక్క కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఇతర సంబందించిన ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మనం చేసే కార్యక్రమాలు అందరూ కూడా భాగస్వాములు కావాలని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేశారు.ఇంతకు ముందు శ్రామిక మహిళా ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ విమల రమదేవి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.సిఐటియు పట్టణ నాయకులు అద్దంకి నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాద నరసింహ సిఐటియు నాయకులు మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ కోట్ల అశోక్ రెడ్డి సలివొజు సైదాచారి, పాక లింగయ్య పి సరిత. హమాలి నాయకులు నగేష్., స్టోర్ హమలి నాయకులు కత్తుల యాదయ్య,. పవర్లూమ్ నాయకులు గంజి నాగరాజు. మిరియాల శ్రీవాణి ఆశా యూనియన్ నాయకురాలు ఎర్ర సౌజన్య. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఎస్బిఐ ఏటీఎంలో చోరీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 10 (వార్తావేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన దివిస్ కంపెనీ ఎదురుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చౌటుప్పల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏటీఎం లోనికి బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి సీసీ కెమెరాలకు నల్లటి పెయింట్ స్ప్రే చేసి ఏటీఎం నుండి నగదు దొంగతనం చేసినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు, ఏటీఎంలో దొంగతనం జరిగిన విషయాన్ని ఎస్బిఐ బ్రాంచ్ అధికారులు ముందుగా గుర్తించి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఏటీఎం లో దొంగతనం జరిగిన సమయంలో సుమారు 12 లక్షల వరకు నగదు ఉండవచ్చునని అధికారులు భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దొంగతనం జరిగిన ఏటీఎం ను పోలీసు ఉన్నతాధికారులు సందర్శించి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. దీనిపై ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

## హెూమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలి : డాక్టర్ శివప్రసాద్

**చౌటుప్పల్, ఏప్రిల్ 10 (వార్తావేదిక సూర్య):**



రాష్ట్రంలో హెూమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలని తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. ప్రపంచ హెూమియో దినోత్సవ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ 2025 ప్రపంచ హెూమియో దినోత్సవం యొక్క ఇతివృత్తం అధ్యాయం, అధ్యాపన, అనుసంధానం అంటే విద్యా, సాధన, పరిశోధన అని అన్నారు. హెూమియోపతి చికిత్స అత్యున్నత ఆదర్శమని తెలిపారు. ఆరోగ్యాన్ని వేగంగా సున్నితంగా శాశ్వతంగా పునరుద్ధించడానికి హెూమియోపతి అనేది కేవలం వైద్య వ్యవస్థ మాత్రమే కాదు అది ఒక జీవన విధానమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 4కోట్ల ప్రజలకు చేరువయ్యే దిశగా హెూమియోపతి వైద్యులు పనిచేయాలనీ, ఇటువంటి వైద్యం పైన తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించి ప్రతి పీహెచ్సి సెంటర్ లో హెూమియో విభాగన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో ఉంచాలని డాక్టర్ శివప్రసాద్ కోరారు.

## భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాలనీ యువత

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపురం 9వ వార్డుకు చెందిన సోమనబోయిన ముత్తమ్మ ఇటీవల మరణించగా కాలనీకి చెందిన యువత బుధవారం 15,200/- కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



కాలనీలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్, ఐలయ్య యాదవ్, మహేష్ యాదవ్, నిరంజన్ యాదవ్ చంద్రశేఖర్ యాదవ్, శివశంకర్ యాదవ్, లింగస్వామి యాదవ్, వంగూరి రాములు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, బండి సుధాకర్ సదర్ పెల్లి వెంకటేశం, కిష్టాపురం రఘు, గంటిల రాజశేఖర్ యాదవ్, గంటీల లింగం యాదవ్, శేఖర్ యాదవ్, శరత్ యాదవ్, కిరణ్ యాదవ్ బచ్చనబోయిన సుజిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**వలిగొండ ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య):**

మండల పరిధిలోని నాగారం గ్రామంలో వలిగొండ పట్టణ కేంద్రంలోని మత్స్యాద్రి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 120 మంది పేషంట్లకు




ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్విని, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాయికుమార్, పసుల సుధాకర్, నరసింహ చారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శర్బనాపురంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందచేత

**ఆలేరు/వార్తా వేధిక సూర్య:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, కాంగ్రెస్ సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులలైన అంగడి యాదమ్మ, సల్లూరి మల్లయ్య గార్లకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సంపద అంత దోచుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంపద సృష్టించి పేదలకు పంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సైదాపురం శాంతమ్మ, మండల నాయకులు బుగ్గ నవీన్, మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, సీనియర్ నాయకులు వట్టెపు శ్రీశైలం, కారె రమేష్, బొడ నరేష్, సిరిగిరి స్వామి, సిరిగిరి సారయ్య, బోడ శ్రీకాంత్, బుగ్గ మహేందర్, సుదగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి నెత్తిన బిజెపి పెట్రోల్, గ్యాస్ గుదిబండ

### సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

**చౌటుప్పల్, ఏప్రిల్ 10 (వార్తావేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరిట సామాన్యుడి నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వం. పెంచిన పెట్రోలు. డీజిల్. వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గొష్కర్నాకర్ డిమాండ్ చేశారు.

గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా చమరు ధరలు తగ్గిన. దేశంలో పెరుగుతున్న పెట్రోల్. డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలు గంజి నీళ్లు కాచుకొని బ్రతుకే పరిస్థితులు లేరని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల్లో వంట గ్యాస్ ధర 130 శాతం. 51 శాతం పెట్రోల్ 74% డీజిల్ ధర పెరిగిందన్నారు పెట్రోల్. డీజిల్. గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్. పెట్రోల్. డీజిల్ ధరలను పెంచడం వలన పేద. మధ్యతరగతి ప్రజల పైన అధిక



భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పెంచిన గ్యాస్. పెట్రోల్. డీజిల్ ధరలను తగ్గించేంతవరకు ఆందోళన. పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. నాయకులు బోయ యాదయ్య. భావండ్లపల్లి స్వామి. శ్రీను. మల్లేశా. పెంటయ్య. రమేష్. తదితరులు పాల్గొన్నారు.





# ఆరు గ్యారంటీల అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ

**చౌటుప్పల్, ఏప్రిల్ 10 (వార్తావేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని తుంగలో తొక్కిందన్నారు.

పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తానన్న రూ. 4వేలు పింఛన్, ప్రతి మహిళకు నెలకు రూ. 2500, తులం బంగారం, రైతుబంధు ఎకరాకు రూ. 15వేలు తదితర అనేక పథకాలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక తమను గెలిపించిన ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్ అన్నారు.

రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని బిజెపి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ , వనం ధనంజయ, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, తడక సురేఖ, గోశిక నీరజ, గోశిక భావనాఋషి గోశిక ధనుంజయ, చింతకింది సంపత్, గట్టు మొగిలయ్య, మారగోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

**నల్లగొండ, ఏప్రిల్ 10 (వార్తావేదిక సూర్య):**

పెంచిన గ్యాస్, డీజల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం నాడు తాళ్ల వెల్లంల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ సుంకం 2 రూపాయలను పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పేదలపై అధిక ధరల భారాన్ని మోపి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పనిచేస్తుందని విమర్శించారు.

ఈ ధరల పెరుగుదల వల్ల రాష్ట్రంలోని 91 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించకపోగా ప్రభుత్వమే గ్యాస్ ధరలను పెంచడం దారుణమని, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గినట్లు అనేక రిపోర్టులు చెబుతుంటే మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం కంపెనీలకు ప్రభుత్వ ఖజానాలు నింపుకోవడం కోసం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ధరలు పెరగడం అంటే వ్యవసాయ అనుబంధ ఆహార వస్తువుల ధరలు పెరగడానికి దారితీస్తుందని తెలిపారు గ్రామీణ పేదలు చేసే పనులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ వస్తుంటే పట్టించుకోని సర్కారు



ధరలను పెంచి వారిని మరింత పేదలుగా మారుస్తున్నారని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, చిట్యాల మండల సహాయ కార్యదర్శి నకిరేకంటి రాములు, సంఘం నాయకులు ఎల్లయ్య, పద్మ, అంజమ్మ, శారద, సంతోష, నాగలక్ష్మి, కవిత, లిఖిత, రమణ, అరుణ, పూలమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి కూలీల గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా బత్తుల పద్మ, ఉపాధ్యక్షులుగా జనగాం శారద, కార్యదర్శిగా పగడోజు నాగలక్ష్మి, సహాయ కార్యదర్శిగా గోపగోని కవిత 11 మంది సభ్యుల తోటి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

### - ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

**భువనగిరి పట్టణంలో, ఏప్రిల్ 10 (వార్తావేదిక సూర్య):** పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లీ అనురాధ మాట్లాడుతూ ప్రతి కుటుంబం రోజువారి వంట అవసరాలకు గ్యాస్ పై ఆధార పడుతుందని ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరలను దాదాపు 1100 రూపాయలు వరకు పెంచి ఎన్నికల సమయంలో100 రూపాయలు తగ్గించి మళ్లీ ఇప్పుడు 50 రూపాయలు పెంచడం సరికాదని అన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాల కు పాల్పడుతూ నిత్యవసర ధరలను పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ నిరుపేదలపై రోజురోజుకీ భారాలు మోపుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. పెంచిన నిత్యవసర ధరలు పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలను తగ్గించకపోతే ఐద్వా



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి ,పట్టణ నాయకులు గౌటి మంగమ్మ, సైదమ్మ ,కడబోయిన లక్ష్మీబాయి, బండారు లక్ష్మి, బొమ్మారం యశోద, బట్టు కృష్ణవేణి, షమీం, రేష్మ బేగం, ఆస్వియ, మైలారం మంజుల, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# విమల రణదీవేను ఆదర్శంగా తీసుకోవాలి

### - దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**భువనగిరి, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**

కార్మిక కార్మిక ఉద్యమ నేత విమల రణదీవే గారిని కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకొని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. ఈ సిఐటియు ఆధ్వర్యం లో విమల రణదీవే 84వ జయంతి సందర్భంగా భువనగిరిలోని జగదేపూర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ విమల రణదీవే గారు మధ్యతరగతి కుటుంబంలో జన్మించి కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసినదని అన్ని రంగాల్లో పనిచేస్తున్న మహిళ కార్మికులకు ఉద్యోగులకు చట్టాలు కావాలని మహిళా ఉద్యోగ కార్మికుల ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించిందని కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని మహిళా కార్మికుల పై అనేక రకాలైన వేధింపులు దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని విమల రణదీవే గారి ఆదర్శంగా తీసుకొని నేటి



కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు ఊదరి రామచందర్ ఐలేషు ధర్మయ్య ఎల్లయ్య లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం జాతీయ కార్యదర్శి ఎం.ఏ.బేబి.ఎంపిక పట్ల హర్షం

**మోత్కూరు, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):**



సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేరళ రాష్ట్రానికి చెందిన ఎం .ఏ.. బేబి ఎంపిక పట్ల ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బేబి విద్యార్థి దశ నుంచే వామపక్షాల భావజాలాలకు అలా వార్చుకొని ఎస్.ఎఫ్.ఐ నుంచి అంచలంచేలుగా సిపిఎం పార్టీలో జాతీయస్థాయికి ఎదిగారన్నారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని మధురలో జరిగిన జాతీయ సి.పి.ఎం మహాసభలలో బేబి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం శుభపరిణామన్నారు.

# అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా

## -అర్జున్ సన్నాఫ్ వైజయంతి

అర్జున్ సన్నాఫ్ వైజయంతి అందరినీ కనెక్ట్ అవుతుందని సినీ హీరో కళ్యాణ్రామ్ చెప్పారు. నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రానికి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించగా, విజయశాంతి హీరో తల్లిగా కీలక పాత్ర పోషిస్తుంది. తల్లీ కొడుకుల అనుబంధం ఈ సినిమా ప్రధానాంశం. గురువారం చిత్తూరులో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో సినిమా సెకండ్ సింగిల్- ముచ్చటగా బంధాలే సోహైల్ ఖాన్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ప్రముఖ పాత్రల్లో కనిపిస్తారు. ఇప్పటికే హ్యూజ్ సెన్సేషన్ సృష్టిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కానుంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విజయశాంతి మాట్లాడుతూ కళ్యాణ్ రామ్ బాబు తల్లి గురించి చాలా అద్భుతంగా చెప్పాడని, తను విలువలు ఉన్న మనిషి, క్రమశిక్షణ గల మనిషి అని కొనియాడారు. తల్లీకొడుకుల అనుబంధంతో ఉన్న ఈ సినిమాని చాలా అద్భుతంగా చేశాడని అన్నారు.

హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ తనను ఆదరిస్తున్న అందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని, ఒక అమ్మ ప్రాణాన్ని



సాంగ్ ని లాంచ్ చేశారు. రఘు రామ్ సాహిత్యంతో కూడిన ఈ పాట తల్లి స్వభావాన్ని హైలైట్ చేస్తుంది, ఆమె తన కొడుకు విజయం సాధించాలనే కలలను సాకారం చేసుకుంటూ, అతనికి నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అదే సమయంలో కొడుకు తన తల్లిని సంతోషంగా, గర్వంగా ఉంచేందుకు ఎంతో ప్రయత్నిస్తాడు. తల్లి-కొడుకుల బంధంతో పాటు, ఈ పాట కళ్యాణ్ రామ్ ప్రేమ వైపు ఒక గ్లింప్స్ అందిస్తుంది, హరిచరణ్ సోల్ ఫుల్ వాయిస్ ఈ పాట ఒక మ్యాజిక్ ని క్రియేట్ చేసింది, ఈ చిత్రానికి పణంగా పెట్టి ఒక బిడ్డకి జన్మనిస్తుందని, మనం వేసే ప్రతి అడుగు అమ్మ నేర్పిందేనని, అలాంటి అమ్మలని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆ బాధ్యత కోసం ఎంత త్యాగం చేశామో చెప్పేదే అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా అన్నారు. హీరోయిన్ సాయి మంజ్రేకర్ మాట్లాడుతూ కళ్యాణ్ రామ్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. డైరెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ తల్లి కొడుకుల మధ్య ఎమోషన్స్ను ఈ సినిమాలో చూపిస్తామన్నారు.

# ఓటీటీలోకి వచ్చేస్తోన్న వీరుడి కథ

బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన విక్కీ కౌశల్ 'ఛావా' మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు 'నెట్ ఫ్లిక్స్' తెలిపింది. బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'ఛావా'.

ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. 'ఛావా' ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని ఓటీటీ ఆడియన్స్‌తో పాటు మూవీ లవర్స్ సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులకు చెక్ పెడుతూ ఈ నెల 11 నుంచి మూవీ స్ట్రీమింగ్ అవుతుందని ప్రముఖ ఓటీటీ 'నెట్ ఫ్లిక్స్' వెల్లడించింది.

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టర్‌ను పంచుకుంది. బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులు కొల్లగొట్టిన 'ఛావా' ఓటీటీలోనూ రికార్డులు కొల్లగొట్టడం ఖాయమని సినీ ప్రియులు అంటున్నారు.



## రికార్డు కలెక్షన్లు

శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక తమ నటనతో మెప్పించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ మూవీని దినేశ్ విజన్ నిర్మించారు. దాదాపు రూ.130 కోట్లతో తెరకెక్కిన 'ఛావా' రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ఈ ఏడాదిలో బాలీవుడ్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సొంతం చేసుకున్న చిత్రంగా నిలిచింది. సినిమాలో అక్షయ్ ఖన్నా, దయానా పెంటీ, అశుతేష్ రాణా, దివ్య దత్తా, వినీత్ కుమార్ సింగ్, సంతోష్ జువేకర్, కిరణ్ కర్మాకర్, అలోక్ నాథ్ తదితరులు కీలక పాత్రలు పోషించగా ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చారు. సినిమా చూసిన చాలామంది ఆడియన్స్ కన్నీళ్లు, స్లోగన్స్‌తో బయటకు వచ్చారు. ఫిబ్రవరి 14న మూవీ రిలీజ్ కాగా చాలా రోజుల వరకూ థియేటర్లలో హిస్టారికల్ మేనియా కనిపించింది.



# "మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు"

## హ్యాపీ న్యూస్ షేర్ చేసిన చిరంజీవి



సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం చిన్న కుమారుడు మార్క్ శంకర్ క్షేమంగా ఉన్నాడని మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్క్ శంకర్‌ను పరామర్శించిన తర్వాత ట్వీట్ చేశారు.

" మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే వుంటాడు." అని ట్వీట్ చేశారు.

# ఏప్రిల్ 14న హిట్ ది థర్డ్ కేస్ ట్రైలర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను వాల్ పోస్టర్ సినిమా హిట్: The 3rd Case నుంచి మరో అప్డేట్ ఇచ్చారు. ఈ నెల 13న ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. హిట్ ది 3rd కేస్ మ్యూజిక్ ప్రమోషన్స్ లీడ్ పెయిర్ రొమాంటిక్ సాంగ్‌తో ప్రారంభమయ్యాయి. నాని, శ్రీనిధి శెట్టి ఈ పాటలో డాజ్లింగ్ కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు.

డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. ఈ రోజు, మేకర్స్ సెకెండ్ సింగిల్ - అబ్కీ బార్ అర్జున్ సర్కార్ రిలీజ్ చేశారు. ఈ పాట అర్జున్ సర్కార్ పాత్రకు ప్రాణం పోసింది. ఇది అతని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది, ఈ సాంగ్ అతని ఫెరోషియస్ ఎనర్జీని సూచిస్తోంది. అతను తన శత్రువులకు పీడకల, తప్పుకు ప్రతీకారం తీర్చుకునే కఠినమైన తత్వాన్ని కలిగి ఉంటాడు.

కృష్ణకాంత్ రాసిన సాహిత్యంతో అతని పాత్ర సారాంశాన్ని పాట ద్వారా అద్భుతంగా చూపించారు. మిక్కీ జె మేయర్ ఆకట్టుకునే ట్రాక్‌ను, ఎలక్ట్రిఫైయింగ్ ఆర్కెస్ట్రేషన్ తో కంపోజ్ చేశారు, అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ సాంగ్‌ని మరోస్థాయికి తీసుకెళుతుంది. నాని కమాండింగ్ ప్రజెన్స్, సాంగ్‌లో ఇంటెన్స్ ఎనర్జీని నింపు తుంది. అర్జున్ సర్కార్ ఎసెన్స్‌ని కంప్లీట్‌గా ప్రజెంట్ చేసే అడ్రినలిన్-చార్జ్డ్ యాంథమ్‌ని క్రియేట్ చేస్తోంది. సాను జాన్ వర్గీస్ మ్యాజికల్ కెమరా వర్క్ అందిస్తూ, ప్రతి మూమెంట్‌ని అద్భుతంగా తీర్చిదిద్దాడు, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు.




# రామ్ చరణ్ చెప్పడం హ్యాపీగా అనిపించింది

టీవీ యాంకర్, హీరో ప్రదీప్ మాచిరాజు తాజా మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ తమను సపోర్ట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ సినిమాలో చాలా మంచి టీం తో కలిసి పనిచేసే అవకాశం దక్కిందని, ఈ చిత్రానికి రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చాడని, బాల్ రెడ్డి విజువల్స్ చాలా వండర్ ఫుల్ వుంటాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ సినిమాని వోన్ చేసుకుని సొంత సినిమాలా వర్క్ చేశారన్నారు. ఈ సినిమాతో చాలామంది కొత్త నటులు, వివిధ వర్గాల వారు పరిచయం అవుతున్నారని, ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్ళ పేర్లు చాలా గట్టిగా వినిపిస్తాయన్నారు. నితిన్ భరత్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారని, సరికొత్త స్టైల్ ని స్క్రీన్ పై చూపించబోతున్నారన్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సపోర్టుతో తొలి అడుగు వేశామని, ఆయన సాంగ్ ని లాంచ్ చేయడం బలాన్ని ఇచ్చిందన్నారు. హీరోయిన్ దీపిక మాట్లాడుతూ తమ సినిమాని సపోర్ట్ చేసిన రామ్ చరణ్ గారికి థాంక్యూ చెప్పారు. డైరెక్టర్ భరత్ మాట్లాడుతూ రామ్ చరణ్ తమ సినిమాకి చాలా సపోర్ట్ చేశారన్నారు.



# విజయ్ సేతుపతి పాన్ ఇండియా సినిమాలో టబు

ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, పూరి కనెక్ట్స్ తో అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో నటి టబు క్రూసియల్ రోల్ లో కనిపించనున్నారు. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌ను ఇటీవలే అనౌన్స్ చేశారు. ఉగాది శుభ సందర్భంగా ప్రకటించిన ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ తమ బ్యానర్ పూరి కనెక్ట్స్ పావు గ్రాండ్ లో నిర్మాణం చేస్తున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్ లో చూడబోతున్నారు. చాలా రకాలుగా ఎక్సయిట్మెంట్ పెంచుతూ, యాక్ట్రెస్ టబు ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సెలెక్టెడ్ రోల్స్ కి పాపులరైన టబు, ఈ పాత్ర, కథాంశం నచ్చి వెంటనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగం కావడానికి అంగీకరించారు. ఈ సినిమా జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సిబ్బందిని మేకర్స్ అనౌన్స్ చేశారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com